
# భారత యువతను తట్టి లేపిన మహా యోధుడు అబ్దుల్ కలాం



**బాపట్ల - నవభూమి :** భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని త్రవ్వకాలువ వద్ద ఉన్న వారి విగ్రహానికి బాపట్ల నియోజకవర్గ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ ఆధ్వర్యంలో బాపట్ల టౌన్ లోని స్థానిక మున్సిపల్ ఆఫీస్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి శాసన సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అంటూ భారత యువతను తట్టి లేపిన మహా పురుషుడు అబ్దుల్ కలాం అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టతను ఇనుమడింపజేసి భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక క్షిపణి పితామహుడు, అపర మేధావి, నిగర్వి, నిరాడంబరుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ ఆ మహోన్నత మానవతావాది సేవలను స్మరించుకుందమన్నారు. భారత జాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగడించారు. శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. తనదైన వ్యక్తిత్వం, ప్రసంగాలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారు. వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన పార్టీ నాయకులు అఖండ ఫౌండేషన్ చైర్మన్ విన్నకోట సురేష్, భీమ లీలా కృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, సాయి ,పాల్గొన్నారు.

## కూటమి ఏడాది పాలన సందర్భంగా నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు







**దెందులూరు జులై 27 నవభూమి :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని దెందులూరు నియోజకవర్గం ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రు , మానూరు , మహేశ్వరపురం , పెద్ద యాగనమెల్లి , కోమటిలంక గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు

## ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**అనంతపురం జూలై 27 నవభూమి:** శివ నారాయణ శర్మ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం జిల్లా కార్యదర్శిపి. రమా కార్యదర్శి , జిల్లా గ్రంధాలయ సంస్థ అనంతపురం వారి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం నందు 27-07-25 న ఆదివారం ఉదయం 10 గంటలకు వ్య లవ్ రీడింగ్ అనే కార్యక్రమం మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం వర్ధంతి జరిగినది. ఇందులో భాగంగా అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా పూలమాలలు నివాళులర్పించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, తెలుగు సాహిత్య కవి అంకే రామలింగయ్య రిటైర్డ్ ఎక్సయిస్ డీస్పీ పి.హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అబ్దుల్ కలాం గురించి వివరించడం జరిగినది. పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడినది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరీయన్ పి కమ్మన్న డి. గోవిందు సహాయ గ్రంథాలయ అధికారి, రికార్డ్ అసిస్టెంట్ జి. ఎం. భాష , ముత్యాలమ్మ , శిరీష మొదలగు వారు పాల్గొన్నారు.

## వివాహ వ్యవస్థ బలపడాలంటే ఒకరినొకరు అర్థం చేసుకోవాలి



**దెందులూరు జులై 27 నవభూమి :** కుటుంబ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని భార్యాభర్తలు ఇద్దరు ఒకరినొకరు అర్థం చేసుకుని అన్యోన్యమైన ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి రాబోయే తరాలకు భార్య భర్తల బంధం యొక్క విలువలు తెలపాలని కొల్లేరు లంక గ్రామాల మహిళ నాయకురాలు, దెందులూరు నియోజకవర్గం పైడిచింతపాడు గ్రామ ముద్దుబిడ్డ, కొల్లేరు సంక్షేమ సేవా సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు.కైకలూరు నియోజకవర్గంలోని శృంగవరపాడు గ్రామ వాస్తవ్యులు బలే వెంకటేశ్వరరావు కుమారుడు, కోడలు వివాహానికి హాజరై వధూవరులను కొల్లేరు సంక్షేమ సేవా సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### ఎస్ఆర్ఐటి కళాశాల నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు

# బలమైన అడుగులు

- ముఖ్య అతిథులుగా హాజరైన జేఎన్టీయూ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి
- ఎస్ఆర్ఐటి కళాశాలలో ఘనంగా 3వ గ్రాడ్యుయేషన్ డే








**అనంతపురం జూలై 27 నవభూమి బ్యూరో** బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి జేఎన్టీయూ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు కె. హేమచంద్రారెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. వి. వేణుగోపాల్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మంది విద్యార్థులకు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు అందజేశారు.ఉన్నత లక్ష్యాలవైపు విద్యార్థులను నడిపిస్తున్న ఎస్ఆర్ఐటి": ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ..2008లో స్థాపితమైన ఎస్ఆర్ఐటి కళాశాల నాణ్యమైన విద్యను లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కళాశాల అటానమస్ హోదా సాధించడం కళాశాల విజయానికి మరో పెద్ద మెట్టు. విద్య నాణ్యతా ప్రమాణాలతో అందిస్తూ.. అనంతపురం జిల్లాలో ప్రథమ ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ఆర్ఐటి నిలిచిందన్నారు.ఈ గ్రాడ్యుయేషన్ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలలో విద్యను పూర్తి చేసి, క్యాంపస్ రిక్రూట్మెంట్ల ద్వారా ఉద్యోగాలు పొందిన విద్యార్థుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందన్నారు.కళాశాల యాజమాన్యం, నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా పని చేయడం అభినందనీయమన్నారు.మంచి నాణ్యతాపరమైన విద్యనందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ఇలానే మంచి నాణ్యమైన విద్యను ఆంధ్రప్రదేశ్‌లో అందిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు "విద్యను అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం." : కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి.ఎస్ఆర్ఐటి కళాశాలకు అటానమస్ హోదా వచ్చిన తర్వాత ఇది మూడవ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని బయటకు వెళ్తున్నదన్నారు.ఈసారి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మందిలో 430 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్సీ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టీసీఎస్ కంపెనీలోనే 165 మందికి రూ. 4 లక్షల నుండి రూ. 9 లక్షల వరకు వార్షిక ప్యాకేజ్‌తో ఉద్యోగాలు లభించాయన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించిన కళాశాల అధ్యాపకులను అభినందిస్తున్నానని చెప్పారు.జేఎన్టీయూలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన తన భార్య జొన్నలగడ్డ పద్మావతి, తాను 8 సంవత్సరాలు లెక్చరర్‌గా పనిచేశానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో 2008లో ఎస్ఆర్ఐటి కళాశాలను ప్రారంభించామని తెలిపారు.కళాశాల అభివృద్ధికి తాను చదివిన కాలేజీ ప్రొఫెసర్ల మద్దతు, అలాగే ఎస్ఆర్ఐటి కళాశాల అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా పనిచేసిన ఫలితంగా ఈ రోజు కళాశాల ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు.కళాశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు 7,500 మంది విద్యార్థులు తమ విద్యను పూర్తిచేసుకొని బయటకు వెళ్లారని, అందులో 6,000 మందికి మంచి ఉద్యోగాలు లభించాయని, మరో 1,000 మంది ఉన్నత విద్య కోసం వెళ్లారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడం తమ అదృష్టంగా భావిస్తున్నానన్నారు.పేదవారి జీవితాలు మారాలంటే విద్యే ఒకటే మార్గమని పేర్కొంటూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం గర్వకారణమన్నారు.ఈ విధంగా నాణ్యమైన విద్యను అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.కళాశాల అభివృద్ధికి తోడుగా నిలుస్తున్న అధ్యాపకులు మరియు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...పిల్లలకు మంచి విద్యను అందిస్తూ విద్యారంగంలోనూ , ఉద్యోగాల కల్పనలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఎస్ఆర్ఐటి కళాశాల యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. బాలకృష్ణ, వైస్ చైర్మన్ డా. రంజిత్ రెడ్డి, మరియు కళాశాల ఆధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేద్దాం

- బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనంలో చంద్రచర్ల హరి





**అనంతపురం జూలై 27 నవభూమి** రాష్ట్రంలో ఉన్న బీసీ ,దళిత ,నిమ్న కులాల నాయకులంతా ఐకమత్యంతో రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేయాలని ఆదివారం అనంతపురం లోని శ్రీ విశ్వకర్మ కళ్యాణ మండపంలో బీసీ కులాల వేదిక ఆధ్వర్యంలో బీసీ కులాల రాష్ట్ర నాయకుల ఐదవ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ వేదిక నిర్మాత విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ న్యాయవాది గురు ప్రసాద్ గారు,ఇంటూరు బాబ్జి ప్రజాపతి ,సాంబశివరావు , పంపవది గోవింద్ ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ శ్రీరాములు , బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి హరి పాల్గొని ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని , ప్రతి పార్టీ ఎన్నికలకు ముందు బీసీ కులాలకు వరాలు ఇవ్వటం ఎన్నికల్లో గెలిచిన తరువాత మరిచిపోవటం పరిపాటి అయ్యిందని అన్నారు. ఇప్పటి నుండి మూస రాజకీయాలకు కాలం చెల్లిందని, ఓట్లు మావి సీట్లు కూడా మావే అనే నినాదంతో బీసీ కులాల వేదిక పనిచేయాలని పిలుపునిచ్చారు. డబ్బులు లేవనో, కుల జనాభా లేదనో రాష్ట్ర స్థాయిలో ఉన్న చాలా బీసీ కులాలకు చట్టసభల్లో అవకాశం కల్పించటం లేదని అన్నారు. బీసీలలో ఉన్న అన్ని కులాలలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చెయ్యటమే బీసీ వేదిక లక్ష్యమని అన్నారు. నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు ఇంటూరి బాబ్జి నంద మాట్లాడుతూ బీసీలలో ఇప్పటివరకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేని బీసీ కులాలలో కేవలం 7, 8 కులాలే అసెంబ్లీ మరియు పార్లమెంట్ లో ఉన్నాయని ఇప్పటికి 140 పైగా కులాలు అసెంబ్లీ గేటు కూడా తాకలేక పోయాయాని, చట్టసభల్లో అడుగుపెడితేనే ఆయా కులాల సమస్యలు తీరతాయని అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి బీసీకి తెలియజేసి హక్కుల కోసం ప్రతి బీసీని చైతన్యం చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో రాయలసీమకు చెందిన మేదర రాష్ట్ర నాయకులు నాగరాజు, వాల్మీకి సాంబ, సగర నాయకులు నవీన్, బీసీ ఉద్యోగుల సంఘం రమణ,పిడుగు శ్రీనివాసులు,సుధాకర్ స్టూడెంట్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్,ఎంఐఎం భాష కులయప్ప ,ప్రదీప్,టి. జి.వెంకటేష్, బాల సంతు పుల్లయ్యప్పా, వంశరాజ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, పట్రా కుల జిల్లా అధ్యక్షులు బసవరాజు మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మరియు మేధావులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి మద్దతును తెలియజేశారు మరియు బీసీల అభివృద్ధి కోసం మిగతా కులాలు అందరూ సహకరించాలని కోరారు.

### భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం

**బాపట్ల - నవభూమి :** భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బాపట్లలోని ఎన్జీవో హోం నందు ఆదివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్లలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ బిల్డర్స్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వెంచర్ సభ్యులు, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తోట కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ గా నర్రా శ్రీనివాసరావు, సెక్రటరీగా మొవ్వ రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీగా షేక్ సుభాని, ట్రెజరర్ గా ఒంగోలు రత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా గౌరవ అధ్యక్షులుగా తిమ్మడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భోద్దుకూరి ధనరాజు, అసోసియేషన్ సభ్యులు ఉప్పాల శ్రీనివాసరావు,మార్పు అన్నదరావు, కాగిత నాగరాజు, రాజు లు భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తోట కృష్ణ మూర్తిని దుశాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి అసోసియేషన్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



## అత్యంత వైభవంగా బెయేర్షెబా మినిస్ట్రీస్ వారు నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు

కొనసాగుతున్న వీరభద్రపురంలో ఉపవాస పండుగలు



**దెందులూరు జులై 27 నవభూమి:** ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు యందు భయభక్తులు కలిగి ఆధ్యాత్మిక చింతనతో మంచి మార్గంలో దేవునికి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని ప్రముఖ దైవజనులు దెందులూరు మండలం సోమవారపు పాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రపురం బెయేర్షెబా ప్రార్థన మందిరం బ్రదర్ కే సల్మాన్ రాజు అన్నారు.బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు ఈ ఉపవాస పండుగలు గత నెల జూన్ 27 తారీకు నుండి ఆగస్టు 15 వరకు ఏలూరు ప్రార్థనా మందిరం నందు జరుగ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఉపవాస పండుగలకు ఏలూరు జిల్లా వ్యాప్తంగా అనేక మంది క్రైస్తవ విశ్వాసులతో పాటు అనేకమంది దైవజనులు పాల్గొన్నారు. ఈ పండుగలలో వాక్యోపదేశం చేయించి రోగుల కొరకు వ్యాధిగ్రస్తుల కొరకు సమస్యల్లో ఉన్న వారి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు దూరప్రాంతాల నుంచి వచ్చి వారు కొరకు వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయించారు. ఈ వేడుకల గురించి బ్రదర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను తెలుసుకొని క్రీస్తు మార్గంలో జీవించాలని కోరుకున్నారు. ఈ వేడుకలకు బెయేర్షెబా మినిస్ట్రీస్ లో పనిచేస్తున్న దైవజనులు మరియు విశ్వాసులు దూర ప్రాంతంలో నుంచి వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు

## షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**అనంతపురం జూలై 27 నవభూమి:** అనంతపురంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన చందన ఫ్యామిలీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. దక్షిణ భారతదేశంలో అత్యధిక ప్రజాదరణ పొందిన చందనా వారు, ఇప్పుడు అనంతపురం నగరంలో తమ మాల్‌ను ఏర్పాటు చేయడం గర్వంగా ఉంది. పెద్ద నగరాలకే పరిమితమైన ఈ స్థాయి షోరూమ్‌ను మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే మన ఊర్లో ప్రారంభించడం ఎంతో ప్రత్యేకం అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా చందన షాపింగ్ మాల్ మేనేజ్మెంట్‌కు నా శుభాకాంక్షలు. మన ప్రాంతంలో అభివృద్ధికి ఇది ఒక చిన్న అడుగైతే, రాబోయే రోజుల్లో ఇది పెద్ద విజయాలదిశగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మావూరి శ్రీనివాసరావు , సంతోష్ రామ్మోహన్ , వెంకట గణేష్ జేఎల్ మురళి , టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు పాలనలో మోసం గ్యారెంటీ

**అనంతపురం. జూలై 27 నవభూమి:** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీ అని మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సైఫుల్లా బేగ్ విమర్శించారు.నగరంలోని సాయి నగర్ లో నిర్వహించిన 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో సైఫుల్లా బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు..హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం పాలనను నిలదీయటానికి వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు ఆలమూరు శ్రీనివాస రెడ్డి , గౌస్ బేగ్ , మారుతీ నాయుడు , జయరాం నాయక్ , రవితేజ , పెన్నుఓబులేసు , స్థానిక నాయకులు హుస్సేన్ పీరా , షైక్ జావీద్ , రాజు , ఖాదర్ బాషా , నారాయణ రెడ్డి , అకీబ్ , మహబూబ్ బాషా , షాల్మియా , సాదిక్ , జాకిర్ , సయ్యద్ జావీద్ , మనోజ్ ,పాల్గొన్నారు



## మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి డా.విజయ్ కుమార్‌ని కలిసిన జనసేన నాయకులు



**బాపట్ల - నవభూమి :** ఆంధ్ర ప్రదేశ్ మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ని బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్న కోట సురేష్ ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి మర్యాద పూర్వకంగా కలిసిన శు భాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. బాపట్ల రూరల్ మండలం సూర్యలంక అడవి పంచాయతీ పరిధిలోని సూర్యలంక బీచ్ కి అతి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెన్నెల రిసార్ట్స్ ను ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ల దిశా నిర్దేశంలో రాష్ట్రం సామాజిక వర్గ ప్రజల ఆర్థిక స్వాతంత్ర్యం, సర్వతో ముఖాభివృద్ధికి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టరు పెదపూడి విజరు కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, కారుమూరి అంజనేష్, తిరుమల శెట్టి సాగర్, పసుపులేటి మహేష్,విష్ణు మొలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు గౌడ్, కామిశేటి సాయిబాబు, సూరినేని శ్రీకాంత్, కోకి రాజశేఖర్ రెడ్డి, గరిగంటి శ్రీనివాసరావు, సాయిన రాంబాబు, అంకిరెడ్డీ అనుష్,ఈమని మణిదీప్, సంబ భవాని సతీష్, విజయరావు నరేష్, పులశెట్టి ధనుష్ తేజ,చంద్రగిరి గంగాధర్,గార్లపాటి చంద్రశేఖర్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ కో ఆపరేటివ్ చైర్ పర్సన్ గొల్లవిల్లి రాజేష్



**మాడుగుల జులై 28 నవభూమి:** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామ కో ఆపరేటివ్ మాజీ చైర్ పర్సన్ గొల్లవిల్లి రాజేష్ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లి నూతన కమిటీ సమావేశం లో జిల్లాలో బీజేపీ పార్టీ ప్రతిష్ఠ గురించి వివరించారు. మాడుగుల నియోజక వర్గం వెనకబడిన ప్రాంతం అని , మాడుగుల నియోజక వర్గానికి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మాడుగుల మండలం లోని శంకరం , డి.గోటివాడ , గొప్పురు , తాటిపర్తి , మామిడి పాలెం గ్రామాల్లో రోడ్లు సదుపాయాలు లేవని, విద్యా , వైద్యం కొరకు దాదాపు 15 వేల మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఆ గ్రామాలకు 4 బ్రిడ్జెలు అవసరం అని ఆయనకు విజ్ఞప్తి చేశారు. నియోజక వర్గం లో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారని,నియోజక వర్గం లో ఒక ప్యాక్టరీ కావాలని కోరారు. ఈ విషయాల పై స్పందించిన ఎంపీ మాడుగుల నియోజక వర్గం ఎంతో వెనుకబడి ఉందని , ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తో కలిసి చర్చించి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గొల్లవిల్లి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో గొల్లవిల్లి శ్రీరామూర్తి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రధాన కార్యదర్శిగా నాగరాజును అభినందించిన ఎమ్మెల్యే ఆనందరావు



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామపంచాయ తీ పరిధి తెలుగుదేశం సీనియర్ నాయకులు ఉప్పలగుప్తంకొత్తచెరువుకి చెందిన చిల్లానాగరాజు గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శిగా నియమితులైనట్లు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు తెలిపారు ప్రధాన కార్యదర్శిగా నాగరాజును టిడిపి గ్రామ కమిటీ సభ్యులు అభినందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీ, మాజీ జెడ్పిటిసి సభ్యులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పండు వెంకటేశ్వరరావు,సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్, పేయ్యల దుర్గారావు, రవణం మధు, మధుర నరసింహమూర్తి, పోలిశెట్టి శివ, మధుర ప్రతాప్, రాయి శివ, బొక్క బుజ్జి, గేద్దం మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మధుర సత్యనారాయణ.గుత్తుల సూరిబాబు, నాగరాజును అభినందించారు


## టిల్ ప్లవర్ విద్యార్థుల అ'పూర్వ' కలయిక




**అనంతపురం జూలై 27 నవభూమి** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన 1996%-%1997 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. దేశ విదేశాల్లో స్థిరపడిన వారితో పాటు వివిధ జిల్లాలో ఉన్న కొందరు విద్యార్థులు ఒక చోట చేరుకుని ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం, కరచాలనం చేసుకుంటూ నిక్‌నేమ్‌లతో పిలుచుకున్నారు. పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడిపారు. 28 ఏళ్ల తర్వాత ఒకరినొకరు చూసుకుని తన్మయత్వంతో మునిగిపోయారు. ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. కాగా త్వరలోనే 1996%-%1997 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులంతా కలిసి తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకోవాలని నిర్ణయించారు.

## విలువలకు ప్రతీక అబ్దుల్ కలాం


**బాపట్ల - నవభూమి :** దేశ రక్షణ రంగ సార్వ భౌమత్వ సాధనలో మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం పాత్ర అద్వితీయమైనదని రియల్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తోట కృష్ణమూర్తి అన్నారు. క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమైనవి. రాష్ట్రపతిగా ఆయన నెలకొల్పిన సంప్రదాయాలు అనన్య సామాన్యమైనవి. నీతి, నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్ధపరత్వం వంటి విలువలకు ఆయన పట్టం కట్టారన్నారు. యువతకు ఆయన చూపిన మార్గదర్శకత్వం అద్భుతమైనదిని వారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. కలాం 10వ వర్ధంతి సందర్భంగా మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, రియల్ ఎస్టేట్ ఏజెంట్ ల సంఘం నాయకులు, యాసిన్, నాగేంద్ర ప్రసాద్, నర్రా శ్రీనివాసరావు, మున్నా బాబు,సురేష్,బాలకోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో రైతాంగానికి పూర్తిస్థాయిలో ఎరువులు

# సరఫరా చేయాలి:కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం జూలై 27.(నవభూమి ప్రతినిధి)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఖరీఫ్ సీజన్ పూర్తయ్యే వరకు రైతాంగానికి పూర్తిస్థాయిలో ఎరువుల సరఫరా చేసేలా చర్యలు గైకొనడంతోపాటు కృత్రిమ కొరతను సృష్టించ కుండా పర్యవేక్షణ వ్యవ స్థను బలోపేతం చేయాలని వ్యవసాయ, మార్కెడ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆది వారం ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు. అవసరాలకు మించి యూరియా వినియో గంపై తప్పనిసరిగా రైతుల కు అవగాహన కల్పించి సాధ్యమైనంత మేరకు వాడ కాన్ని తగ్గించాలని సూచించారు. సాగు నీటి నిర్వహణ పక్కాగా జరిగితే నే ఆశించిన ఫలితాలు వస్తాయని, యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఆందో ళనకు గురిచేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాంప్లెక్స్ ఎరువులు తీసుకుంటేనే డీఏపీ విక్రయి స్తామని పలు ప్రాంతాల్లో వ్యాపారులు నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తు న్నారని, అటువంటి వారిపై ఈసీ, వీడీ యాక్టు నమోదు చేయాలని ఆదే శించారు రైతులు వంటల అవస రానికి మించి యూరియా అధికంగా వాడుతున్నారని, దీనివల్ల భూమి నిస్సార మవుతుందనే అవగాహనను రైతులకు కల్పించాల న్నారు రసాయన ఎరువులు ఎక్కువ వినియోగించడం వల్ల భూసారం తగ్గి వంట ఉత్తత్తుల పై ప్రభావం పడు తుందన్నారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా వాడాలని భూసారం ప్రకారం శాస్త్రవేత్తలు సూచించిన మో తాదు లోనే రైతులు ఎరువుల వినియోగించేలా చూడాలన్నా రు. అలాగని యూరియా కొరత ఉందనే అనుమానం రైతుల్లో తలె త్తకుండా చూడాలన్నారు. రైతులకు అవసరమైన మేరకు ఎరువులు అం దుబాటులో ఉన్నాయనీ. యూరియా కొరత ఉందని కొన్ని మాధ్యమాలు, సామా జిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం జరుగు తోందన్నారు తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతీ రైతు సేవా కేంద్రా నికి అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉంచు కోవాలన్నారు నానో యూరి యావాడకంతో కలిగే ప్రయో జనాలను,రైతులకు వివరిం చాలన్నారు. జిల్లాలో ప్రస్తు త ఖరీఫ్ సీజన్లో 1,63,399 ఎకరాలలో వరి సాగు చేప ట్టారని, దీనిలో ఇప్పటివ రకు ఎ ద జల్లు నిదానం ద్వారా 15,744 ఎకరాలు, నాట్లు వేసే విధానంలో 73,250 ఎకరాలలో నాట్లు వేశా రని, ఆగస్టు 15 నాటికి జిల్లాలో నాట్లు పూర్తవు తాయన్నారు. ఈ ఖరీఫ్ లో 42,493 మెట్రిక్ టన్నులు వివిధ రకాల ఎరువులు అవసరం కాగా ఇప్పటి వరకు 34,224 మెట్రిక్ టన్నులు పం టల సాగు కొరకు విక్రయించగా మిగిలిన 24,405 మెట్రిక్ టన్నులు ఎరువులు అందు బాటులో ఉన్నాయన్నారు. యూరి యా వాడకాన్ని తగ్గిస్తూ శాస్త్రీయ పద్ధతిలో ఎరు వులు వాడకంపై రైతులకు అవగాహన పెంచాలన్నారు దీంతో నేల జీవశక్తి, మెరుగుపడి రసాయన ఎరువుల అవసరం తగ్గుతుం దన్నారు రైతులకు సాగునీటి కొరత లేకుండా ఉత్తమ సాగు నీటి నిర్వ హణ విధానాలను తప్పని సరిగా చేపట్టాలన్నారు..



## కూరగాయలు ,చేపలు మార్కెట్ వ్యాపార సంస్థలపై

# మున్సిపల్ సిబ్బంది విస్తృత తనిఖీలు





**బాపట్ల - నవభూమి :** బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాలను అనుసరించి ఆదివారం ఉదయం సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై దాడులను శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ , సి.హెచ్. కరుణా వారి సిబ్బందితో కలిసి కొనసాగించారు. ఆదివారం రద్దీగా ఉండే శ్రీ. నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్,చేపల మార్కెట్ పరిసర ప్రాంతాల వ్యాపార సంస్థలపై తనిఖీలు చేపట్టారు. వారి వద్ద నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుంటూ ఎక్కడ కొనుగోలు చేస్తున్నారు అని అధికారులు ప్రశ్నించగా ఆదివారం ఉదయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ లో కొనుగోలు చేశామని బదులిచ్చారు. శనివారం రోజున భారీగా స్వాధీనం చేసుకున్న దుకాణంలోనే అమ్మకాలు చేస్తుండడంపై అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణం పై మరలా ఆకస్మిక దాడులు నిర్వహించగా సుమారు 30 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. శనివారం రోజునే సుమారు 5 టన్నుల 650 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్న మరుసటి రోజునే ఈ విధంగా అమ్మకాలు చేయడం పట్ల అధికారులు ఆశ్చర్యపోయారు .ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ విధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ వ్యాపార దుకాణదారులు యదేచ్ఛగా అమ్మకాలు చేస్తుండడంపై మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని అమ్మకాలు చేస్తున్న దుకాణాలను సీజు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడాను ఈ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు . ఈ తనిఖీల లో పురపాలక సంఘ సిబ్బంది , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సంతృప్తిగా తినండి

**నెల్లూరు-నవభూమి:-**రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి, వారు స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగానే డ్వాక్రా గ్రూపు మహిళలతో తృప్తి క్యాంటీన్లు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. నగరంలోని వన్‌టౌన్ పంజా సెంటర్‌లో ఏర్పాటుచేసిన తృప్తి క్యాంటీన్‌ను శనివారం మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.తేజ్ భరత, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు తృప్తి క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 750 క్యాంటీన్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేయగా, రోజూ 10 వేల నుంచి 15 వేల వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తోందన్నారు. 30 వేల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. అందులో భాగంగానే పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలను అందిస్తున్నామని చెప్పారు. నెల్లూరులో ఏర్పాటుచేసిన తొలి క్యాంటీన్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారని తెలిపారు. తక్కువ ధరకే ప్రజలకు భోజనం అందించటంతో పాటు మహిళలకు ఉపాధి కల్పించటమే తృప్తి క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషిచేస్తూ డ్వాక్రా మహిళల జీవనోపాధి పెంచేలా కృషి చేస్తామన్నారు. విజయవాడ నగరంలో మరికొన్ని చోట్ల అన్న క్యాంటీన్ల మాదిరిగా తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జీఎస్టీతో కలిపి ఈ ప్రాజెక్టు వ్యయం రూ.14,51,400 అవుతుందన్నారు. అందులో 75 శాతం డ్వాక్రా మహిళలు, 25 శాతం సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూరుస్తారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటుచేసి వారికి క్యాంటీన్ అప్పగిస్తామన్నారు. నిర్వహణ కోసం కంటైనర్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను సారా ప్రాజెక్టు మేనేజింగ్ పార్టనర్ జె.సాయినాథ్ పర్యవేక్షిస్తారని సురేష్ చెప్పారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.తేజ్ భరత మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక ఉద్యోగి ఉండాలనే ముఖ్యమంత్రి కార్యాచరణకు అనుగుణంగా తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగరంలో 11 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయని, వాటికి అనుగుణంగా డ్వాక్రా మహిళలతో తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీన్లలో రకరకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉంటాయన్నారు. నగరంలో మరో రెండు క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళలకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అందించిన రూ.10,88,550 రుణ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ హర్షితసింగ్, డ్వాక్రా మహిళలు, వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారికి ఆదివారం భక్తుల తాకిడి



**దెందులూరు జులై 27 నవభూమి :** కైకలూరు మండలం కొల్లేటికోటలో వెలసిన శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం కొల్లేటికోట లో ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కారు నిర్వాహక అధికారి కూచిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం - 5000/-అంతరాలయ దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం -5800/- కేశఖండనశాల ద్వారా వచ్చిన ఆదాయం-720/- పెద్ద తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం - 750/- చిన్న తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం - 1800/-లడ్డు ప్రసాదం ద్వారా వచ్చిన ఆదాయం- 26835/-రూమ్స్ అద్దె ద్వారా వచ్చిన ఆదాయం- 5200/- ఫొటోస్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం- 3650/- విరాళం ద్వారా వచ్చిన ఆదాయం- 12118/- ఘటంద్వారావచ్చిన ఆదాయం. వాహనం పూజ ఫోర్ వీలర్ వచ్చిన ఆదాయం -100/- వాహనం పూజ టూవీలర్ వచ్చిన ఆదాయము-100/-ఈరోజు వచ్చిన మొత్తం ఆదాయము- 62,073 ఆదాయం వచ్చిందని శ్రీ పెద్దింట్లమ్మ ఆలయకార్యనిర్వహణాధికారి తెలిపారు

## విద్యుత్ మరమ్మత్తులపై విద్యుత్ నిలుపుదల



**దెందులూరు జులై 27 నవభూమి :** పెదవేగి మండలం, పెదవేగి సెక్షన్ పరిధిలో గల 132 కేవీ పెదవేగి నుండి వెళ్లే 33 కేవీ రామసింగవరం ఫీడర్ లో %=ఖూూ% పథకంలో నూతన లైను నిర్మించుట కొరకు ఈనెల 28వ తేదీ సోమవారం మరియు 29వ తేదీ మంగళవారం నాడు , ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 15:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయబడునని ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం. అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున రామసింగవరం పరిధిలో గల వ్యవసాయ బోరు బావులు కు విద్యుత్ ముందు గా అంటే తెల్లవారుజామున 3:00గంటల నుండి 9:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు అంటే రెండు విడతలగా రైతులకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని కావున రైతు సోదరులు గమనించి సహకరించవలసిందిగా ఆయన కోరారు . గృహ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం కలగదని, మరియు కూచింపూడి సబ్ స్టేషన్ నుండి మైలార్ ఫీడర్ ఫీడర్ కు అంతరాయం ఏర్పడుతుందని తెలియజేశారు.

## బౌద్ధ ఆరామం టూరిజం డెవలప్మెంట్‌కు అనుకూలం: ఐఅండ్‌పి ఆర్‌జెడి కిరణ్ కుమార్

**మామిడికుదురు .జూలై27. నవభూమి:** ఆదుర్రు బౌద్ధ ఆరామం చుట్టూ ఎంతో అందమైన మర అడవులు కలిగి ఉన్న ఈ ప్రదేశం టూరిజం డెవలప్మెంట్ కు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఐ ఎన్ పి ఆర్ జాయింట్ డైరెక్టర్ పి కిరణ్ కుమార్ తెలిపారు ఆదివారం ప్రాచీన ఆది బౌద్ధ స్తూపాన్ని సందర్శించారు ఇక్కడ కట్టడాలను పరిశీలించారు క్రీస్తుపూర్వం రెండవ దశాబ్దంలో అశోకుడు కుమార్తె సంఘమిత్ర నిర్మాణం చేసినట్లు చరిత్ర ఆధారాలను బట్టి తెలుస్తుందన్నారు ఈ బౌద్ధ ఆరామాన్ని సందర్శించటం నాకు అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఆదురు బౌద్ధ స్తూపానికి వచ్చే మార్గంలో సరైన రోడ్లు వసతులు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆయన అసహనం వ్యక్తం చేశారు దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి డెవలప్మెంట్ చేస్తే ఏ కో. టూరిజంగా అభివృద్ధి చెందుతుందని కిరణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు ఆయన వెంట గ్రామ అభివృద్ధి ప్ర దాత స్థానిక గ్రామ సర్పంచ్ బల్ల శ్రీనివాస్. చెల్లి బోయిన శ్రీనివాసరావు .పినిశెట్టి శేఖర్ ఉన్నారు.



# ఏపీ చట్టసభలకు సంబంధించి వివిధ కమిటీలు ఏర్పాటు

**అమరావతి నవభూమి:**-ఆంధ్రప్రదేశ్ చట్టసభలకు సంబంధించి వివిధ కమిటీలను ఇవాళ(శనివారం జులై 26) రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక్కో కమిటీలో 10 నుంచి 12 మంది సభ్యులని నియమించింది. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సదుపాయాలు, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. బీద రవిచంద్ర యాదవ్ అధ్యక్షతన బీసీ సంక్షేమ కమిటీ, వర్ల కుమార్ రాజా అధ్యక్షతన ఎస్సీ సంక్షేమ కమిటీ, మిర్యాల శిరీష దేవి అధ్యక్షతన ఎస్టీ సంక్షేమ కమిటీ, నజీర్ అహ్మద్ అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ కమిటీ, గౌరు చరిత అధ్యక్షతన మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ, తోట త్రిమూర్తులు అధ్యక్షతన సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అధ్యక్షతన గ్రంథాలయ కమిటీ ఏర్పాటు చేశారు. శాసనమండలి చైర్మన్ మోషేనురాజు అధ్యక్షతన సభా నియామాల కమిటీ, తెలుగు భాష-సంస్కృతి అభివృద్ధి కమిటీ, జకియా కానమ్ నేతృత్వంలో అర్జీల కమిటీ, రవీంద్రబాబు నేతృత్వంలో సభా సమక్షంలో ఉంచే పత్రాల కమిటీ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అధ్యక్షతన నైతిక విలువల కమిటీ, బీటీ నాయుడు అధ్యక్షతన విశేషాధికారాల కమిటీ, ఇసాక్ బాషా అధ్యక్షతన ప్రభుత్వ హామీల కమిటీని ఏపీ ప్రభుత్వం నియమించింది.




## ఘనంగా గుంతకల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం






**అనంతపురం జూలై 27 నవభూమి:** గుంతకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ రోజు గుంతకల్లులో నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపిక అయిన సుగాలి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ రాణా ప్రతాప్ ని మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కి ఎంపీ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, యువ నాయకులు, ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ , గుమ్మనూరు సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి గుమ్మనూరు శ్రీనివాసులు , డాక్టర్ సెల్ డాక్టర్ హిమబిందు ,టిడిపి పార్టీ నాయకులు, ప్రతాప , ఎం కె చౌదరి ఎస్ఎం భాష హాస్పిటల్ కమిటీ మెంబర్ శ్రీ నరసింహులు , యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ మొదలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారులి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గుంతకల్లు పట్టణం అజంతా సర్కిల్ నుండి చైర్మన్ వైస్ చైర్మన్ భారీ గజ మాలతో ఆహ్వానం పలకడం జరిగింది అక్కడి నుండి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ వెళ్లి మార్కెట్ యార్డ్ నందు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత అణు పితామహుడు అబ్దుల్ కలాం

### మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి



**బాపట్ల - నవభూమి :** భారత అణు పితామహుడు మిస్సైల్ మ్యాన్ నింగికెగసిన మహోన్నత శిఖరం మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని బాపట్ల నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ భారత అణు పితామహుడు మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆయన దేశానికి అందించిన సేవలు అద్భుతమైనవని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచారని వెల్లడించారు. ఆయన దేశానికి అందించిన క్షిపణుల వలన నేడు ప్రపంచంలో భారత దేశం అగ్రదేశాల సరసన నిలబడిందన్నారు. మనకు భౌతికంగా దూరం అయినా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, చేజర్ల నారాయణరెడ్డి, దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య, బుల్లి రెడ్డి, సి కే నాయుడు, చింతల రాజశేఖర్, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అడే కేథరిన్ రాజు, అంచిపోగులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ నిర్మాత దళిత మేధావి డాక్టర్ కత్తి పద్మారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఎస్పీ నాయకులు

**బాపట్ల - నవభూమి :** దళిత ఉద్యమ నిర్మాత దళిత మేధావి దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు అభినవ అంబేద్కర్ డాక్టర్ కత్తి పద్మారావు 72 వ జన్మదినోత్సవ సందర్భంగా పొన్నూరు లోని లుంబిని వనం లో బహుజన సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు,జిల్లా అడ్వైజర్, సీనియర్ నాయకులు డాక్టర్ గడ్డం ఏలియాలు ఆయన కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దళిత ఉద్యమ శిఖరం లక్షలాది మంది ఉద్యమకారులకు స్ఫూర్తిదాత కవి రచయత మహోన్నత నాయకుడు పండితుడు మేథావి ప్రముఖ అంబేద్కరిష్టు అని దేశానికి ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ఏర్పాటులో ఆయన ప్రాముఖ్యులు అన్నారు. అనంతరం వారు ఇరువురు పూల మాలలు వేసి దృశ్యాలు వాలతో ఘనంగా సత్కరించారు.



# ఫీజులుం!

**భీమవరం నవభూమి:**-కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురుచూస్తున్నాయి. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్లకోసం ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక త్రైమాసిక ఫీజును మాత్రమే కళాశాలల ఖాతాలో జమ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు విడతల సొమ్ము బకాయి పెట్టేశారు. విద్యార్థుల నుంచి కళాశాల లు బకాయి వసూలు చేసే ప్రయత్నం చేశాయి. గత ప్రభుత్వం బకాయిలను విద్యార్థులు చెల్లించి ఉంటే ప్రభుత్వం తల్లుల ఖాతాలో సొమ్ము జమ చేయనుంది. విద్యార్థులు చెల్లించకపోతే కళాశాలల ఖాతాలో జమ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. బకాయిల చెల్లింపు ఎప్పుడు..?ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం తో పలు పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలు సర్టిఫికెట్‌లు ఇవ్వడానికి మొండికేస్తున్నాయి. బిటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినా సరే సర్టిఫికెట్లు లేక అవకాశం కోల్పోయే పరిస్థితి నెలకొంది. మరోవైపు పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంజనీరింగ్‌లో ప్రవేశానికి గడువు ముగుస్తోంది. ఇప్పటికే తుది విడత కౌన్సెలింగ్ ముగిసి సీట్ల కేటాయిం పు కూడా పూర్తయింది. వారికి సర్టిఫికెట్‌లు లేకపోవ డంతో భవిష్యత్ అగమ్యగోచరమైంది. దీనికి ముందుకు కౌన్సెలింగ్ ప్రక్రియలో సర్టిఫికెట్స్ అప్‌చేయకపోవడంతో వెబ్ ఆప్షన్ పెట్టుకునే అవకాశం, సీటు కోల్పోయామని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు ఫీజు బకాయిలు చెల్లించి చివరి నిమిషంలో సర్టిఫికెట్లు తీసుకున్నట్లు చెబుతున్నారు. కొందరు విద్యార్థులు సర్టిఫికెట్లు ఇప్పించాలని ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నట్లు సమచారం. పెరిగిన ఇంజనీరింగ్ ఫీజులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంజనీరింగ్ కోర్స్ ఫీజులను పెంచింది. జిల్లాలో రెండు కళాశాలలు మినహాయిస్తే మిగిలిన కళాశాలల్లో ఫీజులు పెంచారు. దాంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభు త్వం దాదాపు రూ. 35 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ.105 కోట్లు బకాయి పడింది. వైసీపీ పాలనలో రూ.75 కోట్లు బకాయిలు ఉన్నాయి. వాటికోసం యాజ మాన్యాలు ప్రభుత్వ వైపు ఎదురు చూస్తున్నాయి.ఎస్సీ కేటగిరి విద్యార్థులకు చెల్లింపు వాస్తవానికి ఎస్సీ కేటగిరీ విద్యార్థుల బకాయిలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తూ వస్తోంది. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఖాతాలో 60శాతం జమ చేస్తుంది. మిగిలిన 40శాతం రాష్ట్ర ప్రభుత్వం



చెల్లిస్తుంది. ఎస్సీ కేటగిరీ విద్యార్థులకు మాత్రం తల్లుల ఖాతాలోనే ఫీజు రీఎంబర్స్‌మెంట్ సొమ్మును జమ చేస్తున్నారు. మిగిలిన విద్యార్థులందరికీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. దాంతో వారందరి ఫీజును కళాశాలల ఖాతాలో జమ చేస్తోంది. గత ప్రభుత్వం తల్లుల ఖాతాలో జమ చేయడంతో అటు విద్యార్థులు, ఇటు యాజమాన్యాలు ఇబ్బంది పడేవి. తాజాగా కళాశాలలకు చెల్లిస్తుండడంతో అందరికీ ఊరట లభించింది. బకాయిలు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి.ప్రభుత్వంపై తగ్గిన భారం ఎస్టీ విద్యార్థులకు కూడా కేంద్ర ప్రభుత్వం చేయూతనివ్వాలని నిర్ణయించింది. ట్యూషన్ ఫీజులో 60 శాతం కేంద్రం ఇవ్వనుంది. మిగిలిన 40శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. ఈ ఏడాది నుంచి ఎస్‌టి విద్యార్థులకు కూడా ట్యూషన్ ఫీజు అమలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇంజనీరింగ్ కళాశాలలకు వచ్చేసరికి కన్వీనర్ కోటాలో దాదాపు 8500 సీట్లు భర్తీ చేశారు. అందులో 7శాతం అంటే 455 సీట్లు ఎస్టీ విద్యార్థులకు కేటాయించారు. వారందరికీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60శాతం ఫీజు చెల్లిస్తుంది. మిగిలిన 40శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కేంద్రం చేయూతనివ్వడంతో రాష్ట్రంపై ఆర్థిక భారం తగ్గినట్టయ్యింది. ఓసీ, బీసీ విద్యార్థులకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోంది. బకాయిలు పేరుకుపోవడంతో కళాశాలలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల యాజమాన్యాలు ఇటీవల ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపాయి. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత బకాయిలు విడుదల చేస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

# జిల్లాకు అమృత్ నిధులు

**ఏలూరుటూ నవభూమి:**-జిల్లాలోని ఏలూరు నగరంతో పాటు పట్టణాలకు మహర్దశ పట్టనుంది. నగర, పట్టణ ప్రజలను ఎంతో కాలంగా పట్టిపీడిస్తున్న తాగునీటి సమస్య, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు మోక్షం కలగనుంది. అమృత్ 2.0 పథకంలో భాగంగా జిల్లాలోని ఏలూరు నగర పాలక సంస్థ, చింతలపూడి, నూజివీడు, జంగారెడ్డిగూడెం మునిసిపాలిటీలకు రూ.464.28 కోట్లు మంజూరయ్యాయి. నగర,పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి ఈ నిధులు కేటాయించారు.అమృత్ 2.0 పథకంలో భాగంగా జిల్లాకు నిధులు కేటాయించారు. ఏలూరు నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి సరపరాకు 143.13 కోట్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.148.44 కోట్లు, తాగునీటి సరఫరా కోసం చింతలపూడి పట్టణానికి రూ.57.68 కోట్లు, నూజివీడు మునిసిపాలిటీకి రూ.13.87 కోట్లు, జంగారెడ్డి గూడేంకు రూ.101.16 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులకు డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి అధికారులు నివేదికలు పంపారు. ప్రభుత్వం వాటికి అనుమతులు మంజూరు చేసింది. ప్రస్తుతం ఇవి టెండర్ల దశలో ఉన్నాయి. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు మొదలుపెట్టే అవకాశం ఉంది. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో అమృత్ ని?ధుల గురించి పట్టించుకోలేదు. ఈ పథకంలో 50 శాతం నిధులను కేంద్రప్రభుత్వం ఇస్తే మిగిలిన 50 శాతం నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం స్థానిక సంస్థలు, 30 శాతం భరించాల్సి ఉంటుంది. వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులపాలై దివాళ తీసిన నేపథ్యంలో అమృత పథకానికి 50 శాతం నిధులు వెచ్చించలేక కేంద్రం ఇచ్చే నిధులు తీసుకోకుండా పథకాన్ని నీరుగార్చారు. దీంతో నగరాలు, పట్టణాల్లో ఎక్కడ సమస్య లు అక్కడే తిష్ట వేశాయి. ముఖ్యంగా ప్రజలకు అతిముఖ్య మైన తాగునీటి సమస్య, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు చేయలేక అనాటి వైసీపీ ప్రభుత్వం పట్టణ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసింది. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో అమృత్ పథకంలో జిల్లాకు రూ.464.28 కోట్లు కేటాయించేందుకు కృషి చేశారు.ఏలూరు నగరపాలక సంస్థ ఏడు విలీన గ్రామాలతో కలిపి తాగనీటి సరఫరాకు 143.13 కోట్లు కేటాయిం చారు. ఈ నిధులతో పోణంగి దగ్గర 10 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, పంపుల చెరువు దగ్గర మరో 10 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మిస్తారు. రా వాటర్ పంపింగ్ కోసం 10.10 ఎంఎల్‌డీ



ఎస్ఎస్.ట్యాంకు నిర్మిస్తారు. రా వాటర్, క్లియర్ వాటర్ పంపింగ్ కోసం 14 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేస్తారు. ఐదు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇంటింటికీ తాగునీటి సరఫరా కోసం 72.87 కిలోమీటర్ల మేర భూమిలో పైపులైన్లు వేస్తారు. కొత్తగా 4,618 ఇళ్లకు కుళాయిలు ఇస్తారు. వన్‌టౌన్ ఏరియాలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంలో భాగంగా 15 ఎంఎల్‌డీ కెపా సిటీతో పోణంగిలో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తారు. 148.44 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు ప్రారంభిస్తారు. 52 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి పైపులైన్లు నిర్మిస్తారు.చింతలపూడికి తాగునీటి సరఫరా కోసం రూ.57.68 కోట్లు మంజూరయ్యాయి. వీటితో ఏడు ఎంఎల్‌డీ కెపాసిటీ గల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు నిర్మిస్తున్నారు. ఎనిమిది రిజర్వాయర్లను ఏర్పాటు చేస్తారు. 98.81 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేస్తారు. నూతనంగా ఇంటింటికి ఆరు వేల కుళాయిలు వేస్తారు. నాగిరెడ్డిగూడెం రిజర్వాయర్ నుంచి తాగునీరు సరఫరా చేస్తారు.నూజివీడుకు తాగునీటి కోసం రూ.13.87 కోట్లు కేటాయించారు. వీటిని పాడైన పైపులైన్ల మరమ్మతుల కోసం వినియోగిస్తారు. కొత్తగా నాలుగు వేలు ట్యాప్ కనెక్షన్లు ఇస్తారు.జంగారెడ్డిగూడేంకు తాగునీటి సరఫరా కోసం 101.16 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో 30 ఎంఎల్‌డీ కెపాసిటీ గల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు నిర్మిస్తారు. 45.43 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేస్తారు. నాలుగు రిజర్వాయర్లను నిర్మిస్తారు. కొత్తగా 9,486 కుళాయి కనెక్షన్లు ఇస్తారు.టెండర్ల దశలో ఉన్నాయి..అమృత్ పథకంలో ఏలూరు, చింతలపూడి, నూజివీడు, జంగారెడ్డిగూడెం మునిసిపాలిటీలకు అమృత్ నిధులు మంజూరయ్యాయి. ప్రభుత్వ అనుమతులు లభించాయి. ప్రస్తుతం టెండర్ల దశలో ఉన్నాయి. టెండర్లు పూర్తవగానే కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్ చేయించుకుని పనులు ప్రారం భిస్తాం.

# కంత్రీ కోటీ..శ్వరమ్మ

**విజయవాడ నవభూమి:**-కుటుంబ నిర్వహణ కోసం తమతమ భర్తలిచ్చిన డబ్బు నుంచి కొంత పక్కన పెట్టారు. చీటీలు వేసి, వాటిని డబుల్ చేసి ఏదో ఒకరోజు తమతమ భర్తల చేతుల్లో పెట్టి సర్‌ప్రైజ్ చేయాలనుకున్నారు. చివరికి డబ్బులన్నీ పోగొట్టుకుని లబోదిబోమంటున్నారు. రామలింగేశ్వరనగర్ శివశంకర్ రోడ్డులో చీటీలు నిర్వహించి కొద్దిరోజుల క్రితం జెండా ఎత్తేసిన కోటేశ్వరమ్మ కేసులో మహిళల బాధలివి. కోటేశ్వరమ్మ రూ.5 కోట్ల వరకు చీటీల సొమ్ముతో విజయవాడ నుంచి పారిపోయిన విషయం తెలిసిందే. దీనిపై బాధితులను కలిసినప్పుడు కొత్తకోణం బయటపడింది. రామలింగేశ్వరనగర్‌లో ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు ఎక్కువ. ఆ తర్వాత వ్యాపారులు మూడోస్థానంలో ఉంటారు. గాయత్రీ రోడ్డులో సొంతిల్లు ఉన్నప్పటికీ రామలింగేశ్వరనగర్‌లో అద్దె ఇంట్లో ఉంటున్న కోటేశ్వరమ్మ పదిహేనేళ్లుగా చీటీలు నిర్వహిస్తోంది. ఒకరి ద్వారా మరొకరు.. ఇలా చాలామంది ఆమె వద్ద చీటీలు వేశారు. రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకూ చీటీలు వేసినట్టు బాధితులు చెబుతున్నారు. తాజాగా భర్తతో కలిసి పరారైన కోటేశ్వరమ్మ ఆచూకీ కోసం పటమట పోలీసులు గాలిస్తున్నారు. బకాయిలు ఇవ్వడానికి రేపుమాపు అంటూ వాయిదా వేసిన ఆమె ఒక్కసారిగా ఇంటికి తాళం వేసి షాక్ ఇచ్చింది. కోటేశ్వరమ్మ భర్త ఆర్టీసీ గవర్నరుపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొన్నినెలలుగా ఆయన సిక్‌లీవ్‌లో ఉన్నాడు. కోటేశ్వరమ్మ చేసిన ఘనకార్యంతో పోలీసులు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు లేఖ రాశారు. కోటేశ్వరమ్మ భర్త విధుల్లో చేరిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.



## అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

### రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు



**బాపట్ల - నవభూమి :** అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తగా దేశ అణు, శాస్త్రీయ రంగాలకు మార్గనిర్దేశం చేసిన దార్శనికుడు మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహోన్నత మానవతా వాది సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. రాష్ట్రపతిగా, క్షిపణి శాస్త్రవేత్తగా, భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డు గ్రహీతగా భారత దేశపు మిస్సైల్ మెన్ గా పేరుగాంచారు. నేటి యువతకు ఆయన ఆదర్శప్రాయుడని వేజండ్ల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు సీనియర్ రోటరీ సభ్యులు ఇ.హరిబాబు, జిట్టా శ్రీనివాసరావు, ఎం సుధీర్ కుమార్, ఎల్ పి కుమార్, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివి

### మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు






**బాపట్ల - నవభూమి :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివి మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందిన మన మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 10 వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని త్రవ్వ కాలువ సెంటర్లో గల విగ్రహానికి మాజీ సైనికుల తో కలిసి పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ రక్షణ రంగానికి డాక్టర్ అబ్దుల్ కలాం చేసిన సేవలు ఎనలేనివి అని అంతే కాకుండా భారతీయులు అందరినీ ముఖ్యంగా విద్యార్థులను చైతన్య పరచటం లో ఆయన తీసుకున్న శ్రద్ధ అమోఘం అని కొనియాడారు. నీతి మంతులను, నిజాయితీ పరులను నిస్వార్థ సేవకులను భారతదేశంలో కులమతాలకు అతీతంగా ఆదరిస్తారు అనే దానికి నిదర్శనమే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. రాష్ట్రపతి స్థానాన్ని పొందటం, భారత రత్నగా కీర్తింపబడటం దేశ ప్రథమ పౌరుడిగా గౌరవించబడటం అయన కి దక్కుతుందన్నారు. మాజీ సైనికుల తో పాటు ప్రతి ఒక్కరూ భారతదేశ మహనీయులు అయినటువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఏపీజే అబ్దుల్ కలాం, లాంటి వారి సేవలను గుర్తుంచుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహ కమిటీ చైర్మన్ రైల్వే బోర్డు మెంబర్ పఠాన్ రాజేష్, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, పి రాధాకృష్ణ మూర్తి, డి వెంకటేశ్వర్లు, అడే కిషోర్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## గంటా కోటేశ్వరమ్మ శ్రద్ధాంజలి ఘటించిన ప్రముఖ నాయకులు

**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట అంజి బాబు తల్లి గంటా కోటేశ్వరమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు జెడి శీలం పాల్గొన్ని అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,చల్లా రామయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



# రాష్ట్రంలో అరాచకం సృష్టించేందుకు వైసీపీ కుట్ర



**గణపవరం, నవభూమి:**–రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు అగాథం లోకి నెట్టేసిన వైసీపీ నేడు రాష్ట్రంలో అరాచకం సృష్టించేందుకు యత్నిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం గణపవరంలో అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అధ్యక్ష తన సుపరిపాలనలో తొలి అడుగు సభ నిర్వహించారు. మంత్రి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇమ్మని కోరిన వ్యక్తి అధి కారం అందుకుని రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడని విమర్శించారు. ప్రధాని మోదీ సాయంతో సీఎం చంద్రబాబు అనుభవంతో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందన్నారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషికి నిదర్శనమన్నారు. ఉత్సాహంగా పర్యటన..ఏం అవ్వా.. ఏం తమ్ముడూ బాగున్నావా? టీడీపీ ఏడాది పాలన ఎలా ఉంది? పథకాలు అందుతున్నాయా? ఏమైనా దిద్దుబాట్లు అవసరమా అంటూ కుశల ప్రశ్నలతో మంత్రి అచ్చెన్నాయుడు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం గణప వరంలో ఆసక్తిగా సాగింది. వెలంపేట పర్యటనలో పలువురు ఇళ్లు, తాగునీరు తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. తొలుత మంత్రికి అభిమానులు, కార్యకర్తలు, మహిళలు హారతులు పట్టి గజమాలతో స్వాగతం పలికారు. గణపవరం సొసైటీ నూతన అధ్యక్షుడు కూసంపూడి సురేంద్రకుమార్ రాజు, పాలకవర్గాన్ని మంత్రి, గన్ని సత్కరించారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణంరాజు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ రాజశేఖర్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘ చైర్మన్ వలవల బాబ్జీ, ఉంగుటూరు నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జ్ మాలతీరాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి**

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం, జులై 27 : నవభూమి బ్యూరో** ఈనెల 28వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా. విజ్ఞప్తి చేశారు.

## కర్లపాలెంలో అబ్దుల్ కలాం వర్ధంతి

**ఘన నివాళులు అర్పిస్తున్న ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా**



**బాపట్ల – నవభూమి :** అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయం లో ,కర్లపాలెం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ, పార్టీ అధ్యక్షులు షేక్ బాజి,బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పఠాన్ కరిముల్లా, ఇబ్రహీం, జానీ బాషా, రియాజ్ బేగ్, బహదూర్ బాషా, హైద్రాబాద్ వలి, ఖాదర్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## బస్తాకు 2 కిలోల తరుగు!

**మెరకముడిదాం, నవభూమి:**–చీపురు పల్లి ఎంఎల్ఎస్ పాయింట్ ద్వారా మెరకముడిదాం మండలంలోని అన్ని రేషన్ డిపోలకు పంపిణీ చేస్తున్న బియ్యంలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని డీలర్ల సంఘం జిల్లా డివిజన్ ఉపాధ్యక్షుడు కెంగువ శ్రీను, మండల అధ్యక్షుడు సుంకరి జయసింహ ఆరోపించారు. ఈ మేరకు మండలంలోని డీలర్లతో కలిసి శనివారం స్థానిక తహసీల్దార్ సులోచనారాణి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో అన్ని ప్రజాపంపిణీ రేషన్ షాపులకు పంపిణీ చేసే పేదల బియ్యంలో చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద 50 కిలోల బస్తాకు సుమారుగా ఒకటి, రెండు కిలోల బియ్యం తరుగు రావడంతో డీలర్లు లబోదిబోమంటు న్నారని తెలిపారు. దీనిపై చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్లి అడిగితే.. ఎండీ ఇచ్చిన కాటాతోనే తూస్తున్నామని, ఇష్టం ఉంటే సరుకులు విడిపించవచ్చు లేకపోతే వెళ్లిపోవచ్చని గోడౌన్ ఇన్‌చార్జి సన్యాసిరావు సమాధానం ఇచ్చారని చెప్పారు. దీంతో చీపురుపల్లి ఆర్డీ వోకు, మెరకముడిదాం తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేశా మన్నారు. అలాగే ఎంఎల్ఎస్ పాయింట్‌లో పనిచే స్తు న్న సివిల్ సప్లయి కార్పొరేషన్ ఉద్యోగులు తూకం వేయకుండా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని వీరు ఆరోపించారు. ఎంఎల్ఎస్ పాయింట్‌లో తప్పనిసరిగా తూకం వేసిన తర్వాతే డిపోలకు బియ్యాన్ని తరలించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.చర్యలు తీసుకుంటాం చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌లో రేషన్ డిపోలకు పంపిణీ చేసిన బియ్యం తరుగుదల విషయం పై తహసీల్దార్ సులోచనరాణిని వివరణ కోరగా.. సం బంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిం చేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# లీజు రద్దు..!



**భీమవరం నవభూమి:**–భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం స్థలం లీజును ప్రభుత్వం రద్దు చేసింది. ప్రభుత్వం 25 ఏళ్ల క్రితం భీమవరం రెండో పట్టణంలో స్థలం లీజుకు ఇచ్చింది. ఆ స్థలంలో అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రాన్ని నిర్మించారు. నెలకు రూ.6వేలు చెల్లించేలా కేంద్ర నిర్వాహ కులు మునిసిపాలిటీతో ఒప్పందం చేసుకున్నారు. స్థలం కేటాయించినందుకు పాత బస్టాండ్ వద్ద మరో స్థలాన్ని మునిసిపాలిటీకి ఇచ్చినట్టు సాంస్కృతిక కేంద్ర నిర్వాహ కులు చెబుతున్నారు. మునిసిపల్ పరిపాలన శాఖ లీజును రద్దు చేస్తూ మునిసిపాలిటీకి ఉత్తర్వులు జారీచేసింది. మునిసిపాలిటీ ఇటీవల అల్లూరి సీతారామరాజు సాంస్కృతి క కేంద్రానికి నోటీసులు ఇచ్చింది.కేంద్రమంత్రి వర్మ దృష్టికి..లీజు రద్దు ఉత్తర్వులతో ఉలిక్కిపడిన నిర్వాహకులు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ దృష్టికి తీసుకు వెళ్లారు. లీజు తక్కువగా ఉందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో ఉంది. మునిసిపల్ పరిపాలన శాఖ కూడా లీజు రద్దు చేయడం పట్టణంలో చర్చకు దారి తీసింది. మునిసి పాలిటీలో పాలకవర్గం ఉంటే ఈ సమస్య ఉండేది కాదు. లీజును పొడిగిస్తూ పాలకవర్గం తీర్మానం చేసేది. ప్రభుత్వం అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకునేది. పాలకవర్గం లేకపోవడం వల్లే లీజు రద్దయిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ స్థాయిలో రద్దు చేసినా సరే భీమవరం ప్రాంత ప్రజలకు సాంస్కృతిక కేంద్రానికి బలమైన బంధం ఉంది. ఫలితంగా స్థానికంగా అధికారులు తదుపరి చర్యలు తీసుకునే అవకాశం లేదు. ఎప్పటిలాగే నిర్వాహకులు సాంస్కృతిక కేంద్రాన్ని నిర్వహించుకునే అవకాశం ఉంది. కానీ లీజు పొడిగింపు కోసం చర్యలు తీసుకోవాలన్న అభిప్రా యం బలంగా వినిపిస్తోంది. ప్రభుత్వం నుంచే దీనిపై మళ్లీ వివరణ కోరితే అధికారులు ఇక్కడ పరిస్థితులతో నివేదిక పంపేందుకు అవకాశం ఉంటుంది. మళ్లీ లీజు గడువు పెంపు సాధ్యమవుతుంది. అల్లూరి సీతారామరాజు సాంస్కృ తిక కేంద్రం లీజు పొడిగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఆ దిశగా కృషి చేయాలి. విలీన సమస్యలతో మునిసిపాలిటీకి ఎన్నికలు నిర్వహించలేదు. పాలకవర్గం లేకపోవడంతో లీజు పొడిగింపు తీర్మానం జరగలేదు. దాంతో మున్సిపల్ పరిపాలన శాఖ స్థాయిలో నిర్ణయం తీసుకున్నారు. అదే పాలకవర్గం ఉంటే ఈ సమస్య ఉండేది కాదు.శ్రీకృష్ణదేవరాయలు సేవా కేంద్రం..? భీమవరంలో శ్రీకృష్ణ దేవరాయల సేవా కేంద్రం లీజు గడువు కూడా పూర్తి కానుంది. గడువు పెంపుపై ము నిసిపల్ పరిపాలన శాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 25 ఏళ్ల క్రితం శ్రీకృష్ణదేవరాయల సేవా కేంద్రానికి స్థలాన్ని కేటాయించడంతో స్థానికులు భవనాన్ని నిర్మించుకున్నారు. లీజు రద్దు నిర్ణయంతో స్థానికంగా వ్యతిరేకత వ్యక్తం కానుంది.

# నున్న.. నేడు.. రేపు..

**విజయవాడ నవభూమి:**–50 ఏళ్ల కిందటే కేదారేశ్వరపేటలో పండ్ల మార్కెట్ ఏర్పడింది. అంతకుముందు కొన్ని ఏళ్ల పాటు కాళేశ్వరరావు మార్కెట్‌లో ఉండేది. అప్పట్లో కాళేశ్వరరావు మార్కెట్‌లో ఉండే 20 మంది పండ్ల వ్యాపారులు కేదారేశ్వరపేటలో 4.50 ఎకరాలు కొని పండ్ల మార్కెట్‌ను స్థాపించారు. ఈ మార్కెట్‌కు అసోసియేషన్ ఉంది. కానీ, ఈ అసోసియేషన్‌లో స్థల యజమానులే నాయకులు. మొదట్లో వారే దుకాణాలు నిర్వహించారు. కాలక్రమంలో ఇతరులకు ఇవ్వటం ప్రారంభించారు. ప్రస్తుతం పండ్ల మార్కెట్‌లో 300 మంది వరకు వ్యాపారులున్నారు. ఇక్కడ వ్యాపారం చేసే వారంతాషాపులు కట్టించిన స్థల యజమానులకు సంవత్సరానికి సరిపడా అద్దె ముందే చెల్లించాలి. ప్రస్తుతం నెలకు రూ. లక్ష చొప్పున సంవత్సరానికి రూ.12 లక్షల చొప్పున వ్యాపారులు అద్దె కడుతున్నారు. స్టాల్స్ కట్టించిన స్థల యజమానులకు కోట్లాది రూపాయల అద్దెలు వస్తున్నాయి. ఎవరు అద్దె ఎక్కువ ఇస్తే వారికే షాపులు అన్నట్టుగా కేటాయింపులు జరుగుతున్నాయి. దీనికి తోడు అనధికారిక దుకాణాలు వెలిశాయి. రోడ్లపైకి వచ్చేశాయి. ప్రధాన రోడ్డుపైన కూడా హ్యాకర్లకు అనుమతులు ఇచ్చేస్తున్నారు. దీనికి కూడా డబ్బు వసూలు చేస్తున్నారు.ట్రాఫిక్ చక్రబంధం కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్ వల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. కళాశాలలు, పాఠశాలలు, రైతుబజార్, సచివాలయం, పండ్ల మార్కెట్ వంటి వాటికి ప్రధానమైన రహదారి ఇదొక్కటే. ఈ రోడ్డుపైన కూడా వ్యాపారాలు చేసేస్తుండటంతో ట్రాఫిక్ కష్టాలకు అంతే లేకుండాపోయింది. మార్కెట్‌కు వచ్చే భారీ కంటైనర్లు, ట్రక్కులు, లారీలు, వ్యాన్ల లోడింగ్, అన్‌లోడింగ్ కూడా రోడ్డు మీదే జరగటం, అనధికార దుకాణాలు, హ్యాకర్ల విక్రయాల వల్ల ట్రాఫిక్ ముందుకు కదల్లేని పరిస్థితి ఏర్పడింది. అసలే ఇరుగ్గా ఉన్న ఎర్రకట్ట మీదుగా లారీలు, ట్రక్కులు వస్తున్నాయి. రోజూ 300 పైబడి లారీలు అన్‌లోడింగ్‌కు వచ్చి రోడ్లపైనే నిలిచి ఉంటున్నాయి. వీటివల్ల ట్రాఫిక్ పెరుగుతోంది. కళాశాలలు, పాఠశాలలు, ఆఫీసులకు సకాలంలో వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతినెలా 5 నుంచి 10 వరకు ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇవేకాకుండా ఈ ప్రాంతంలో పారిశుధ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.నున్న తరలించరెందుకు? కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్ ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకోవటంతో



ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు మార్కెట్‌కు రావటం తగ్గిపోయారు. వ్యాపారాలు కూడా తగ్గిపోతున్నాయి. దీంతో పండ్ల మార్కెట్‌లో వ్యాపారాలు చేసుకునే వ్యాపారులు 120 మంది వరకు కలిసి 1998లో నున్న మ్యాంగో మార్కెట్‌ను ఆనుకుని 23 ఎకరాలు కొన్నారు. ఇక్కడ షాపులతో పాటు 100 అడుగుల రోడ్లు నిర్మించారు. 2001 నుంచి ఇక్కడ మామిడి సీజన్‌లో వ్యాపారాలు చేసేవారు. ఏడాదిలో 3 నెలలు ఇక్కడ మామిడి వ్యాపారాలు, మిగిలిన 9 నెలలు కేదారేశ్వరపేటలో వ్యాపారం చేయటం మొదలుపెట్టారు. నున్న మార్కెట్‌లో కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్ యజమానులు కూడా భాగస్వాములుగా ఉన్నా.. వ్యాపారులెవరినీ కదలనివ్వడం లేదు. కోట్లాది రూపాయల అద్దెలు పోతాయనే భయంతోనే అలా చేస్తున్నారు. సగంమంది వ్యాపారులు వెళ్లడానికి సిద్ధంగానే ఉన్నా.. మిగతా వారిని యజమానులు బలవంతంగా ఉంచేస్తున్నారు.అర్జీలు బుట్టదాఖలు మార్కెట్ తరలింపు కోసం వ్యాపారులు 20 ఏళ్లుగా మున్సిపల్ కమిషనర్లు, కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా వారి గోడు వినే పరిస్థితి లేకుండాపోయింది. వేలసంఖ్యలో అర్జీలు వచ్చినా సమస్య పరిష్కారం కావట్లేదు. మార్కెట్‌ను తరలించాలని కార్పొరేషన్ నోటీసులు ఇస్తే.. యజమానులు గడువు కోరడం పరిపాటిగా మారింది. ఈ మార్కెట్‌కు భారీ వాహనాలు రాకుండా అడ్డుకోవటానికి కార్పొరేషన్ అధికారులు నలువైపులా గడ్డర్లు ఏర్పాటుచేసినా ధ్వంసం చేశారు.

# మూడేళ్లలో మెట్రో


**విజయవాడ, నవభూమి:**– రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు జనరల్ కన్సల్టెంట్లతో ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ ఒప్పందాలను కుదుర్చుకుంది. విజయవాడలోని ఏపీసీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమక్షంలో ఆయా కన్సల్టెన్సీ సంస్థలతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఒప్పందాలు చేసుకుంది. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు స్పెయిన్‌కు చెందిన 'టి ప్సా' సంస్థతోనూ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టుకు ఫ్రాన్స్‌కు చెందిన శిస్ట్రా సంస్థను జనరల్ కన్సల్‌టెంట్లుగా నియమించుకుంది. నాలుగేళ్ల పాటు విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టుల నిర్మాణం, పర్యవేక్షణ, సాంకేతిక సహకారం, నిర్వహణ వంటి సేవలను టిప్సా, శిస్ట్రా సంస్థలు అందించాల్సి ఉంటుంది. ఇందుకుగాను టిప్సా సంస్థకు రూ.188 కోట్లు, శిస్ట్రా సంస్థకు రూ.214 కోట్లు చెల్లించేందుకు ఏపీఎంఆర్‌సీఎల్ నిర్ణయించింది. ఈ మేరకు మంత్రి పి.నారాయణ సమక్షంలో ఎంఓయూ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సత్వర రవాణా వ్యవస్థలను ప్రజలకు అందించటం కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మెట్రో రైల్ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.



కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ మెట్రో ప్రాజెక్టులను గాడిన పెడుతున్నామన్నారు. నగరాలలో పెరుగుతున్న వాహనాలు, ట్రాఫిక్ సమస్యలకు మెట్రో రైళ్లు మాత్రమే పరిష్కారమన్నారు. దీనిని గుర్తించి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూడా విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించాలన్న ఉద్దేశంతో వాటికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. విశాఖపట్నం మెట్రో టెండర్లను పిలిచామని, విజయవాడ మెట్రో టెండర్లు కూడా కొద్ది రోజుల్లో ఆహ్వానిస్తామని చెప్పారు. విశాఖపట్నంలో రూ.11,498 కోట్ల అంచనా వ్యయంతో, విజయవాడలో రూ.10,118 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైల్ ప్రాజెక్టును చేపడుతున్నామని నారాయణ వెల్లడించారు. రెండు మెట్రో ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం 20 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం, మిగిలిన 60 శాతం కేంద్ర ప్రభుత్వం ఇప్పించే రుణంతో చేపట్టనున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ 20 శాతం వాటాగా విజయవాడలో ఏపీసీఆర్డీఏ, విశాఖలో వీఎంఆర్డీఏ ద్వారా నిధులు సమకూర్చనున్నట్టు తెలిపారు. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టులో భాగంగా ఫేజ్–1 లో 3 కారిడార్లుగా 46.23 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ గేట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.40 కిలోమీటర్ల మేర 29 స్టేషన్లతో కారిడార్–1, గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు 5.07 కిలోమీటర్ల మే 6 స్టేషన్లతో కారిడార్–2, తాడిచెట్లపాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75 కిలోమీటర్ల మేర 7 స్టేషన్లతో కారిడార్–3 పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. తాటిచెట్లపాలెం నుంచి మధురవాడ వరకు 20 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ లైన్ వస్తుందని తెలిపారు. విశాఖ మెట్రో కోసం కేంద్ర నిధులు రూ.2018 కోట్లు, రాష్ట్ర నిధులు రూ.2863 కోట్లు, భూ సేకరణకు రూ.847 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. విజయవాడ మెట్రో రైలుకు మొదటి దశలో 35.04 కిలోమీటర్ల మేర పనులు చేపడుతున్నట్టు చెప్పారు. గన్నవరం బస్‌స్టేషన్ నుంచి పీఎన్‌బీఎస్ వరకు 25.95 కిలోమీటర్ల పొడవున కారిడార్–1, పెనమలూరు సెంటర్ నుంచి బందరు రోడ్డు మీదుగా పీఎన్‌బీఎస్‌కు వరకు 12.45 కిలోమీటర్ల చొప్పున కారిడార్–2 మొత్తంగా 33 స్టేషన్లతో నిర్మించనున్నట్టు చెప్పారు. విజయవాడ మెట్రో భూ సేకరణకు రూ.1152 కోట్ల మేర ఖర్చు అవుతుందని నారాయణ వెల్లడించారు. రుణంగా తీసుకునే మొత్తాన్ని వాయిదాల పద్ధతిలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ చెల్లిస్తుందని తెలిపారు. విశాఖ మెట్రోకు 99.75 ఎకరాలు, విజయవాడ మెట్రో 91 ఎకరాల భూములు అవసరమౌతున్నాయని, భూ సేకరణకు నోటీసులు ఇచ్చామని తెలిపిన మంత్రి మూడేళ్లలో మెట్రో రైల్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





**అనంతపురం జూలై 27 నవభూమి** ఈస్ట్ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలోని చాగల్లు గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు పాల్గొన్నారు. ఆదివారం కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుతోపాటు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే నివాసానికి విచ్చేసిన మంత్రివర్యులకు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు ఉత్సాహభరితంగా ఘన స్వాగతం పలికారు.లితరువాత గ్రామంలో గడప గడపకు వెళ్లి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి ప్రజలకు వివరించారు.లిప్రజలు అందరూ ఎంతో ఆనందంగా స్పందించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపట్ల, అభివృద్ధి పనుల పట్ల తాము పూర్తిగా సంతృప్తిగా ఉన్నామని పేర్కొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న మంత్రివర్యులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... ప్రజల ఆశల్ని నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని హామీఇచ్చారు.

## డ్రెయిన్ల ప్రక్షాళన



**కార్పొరేషన్, నవభూమి:**–నగరంలో డ్రెయిన్ల ప్రక్షాళన ప్రారంభమైంది. ఆక్రమణలకు గురైన డ్రెయిన్లను యుద్ధప్రాతిపదికన తొలగించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆక్రమణల్లో ఇళ్లు పోయే వారికి ప్రత్యామ్నాయంగా టిడ్కో ఇళ్లు కల్పించాలని నిర్ణయించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం మంత్రి నారాయణ అధికారులతో కలిసి పర్యటించారు. గుణదల పుల్లేటికట్ట, దర్శిపేట, పకీరుగూడెంలో అవుట్‌ఫాల్ డ్రెయిన్లు, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ దిగువన వర్షపునీరు నిల్వ ఉండే ప్రాంతాలతో పాటు ఆటోనగర్‌లోని వీఎంసీ శాటిలైట్ స్టేషన్‌ను మంత్రి పరిశీలించారు. కొన్నిచోట్ల డ్రెయిన్లు వెడల్పుగా ఉండగా, మరికొన్ని చోట్ల ఇరుగ్గా ఉండటంపై అధికారులను వివరణ అడిగారు. కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ప్రహరీలను డ్రెయిన్లను ఆక్రమించి కట్టడాన్ని గుర్తించారు. ప్రవాహానికి ఇబ్బందిగా మారిన అక్రమ కట్టడాలు తొలగించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో వర్షపు నీరు బయటకు వెళ్లేలా డ్రెయినేజీల నిర్మాణానికి 2014–19 మధ్యకాలంలో రూ.500 కోట్లతో పనులు ప్రారంభించి, 55 శాతం పూర్తి చేశామన్నారు. అయితే, గత ప్రభుత్వం పనులను నిలిపేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల విజయవాడ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. నగరంలో అవుట్‌ఫాల్ డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చాలాచోట్ల డ్రెయిన్లు ఆక్రమణకు గురయ్యాయని, 10 అడుగులు ఉండాల్సిన చోట 2 అడుగులే ఉన్నాయన్నారు. ఇలాగైతే నీరు బయటకు ఎలా వెళ్తుందని అధికారులను ప్రశ్నించారు. ఆక్రమణలను మార్కింగ్ చేసి డ్రెయిన్లు వెడల్పు చేయాలన్నారు. సెప్టెంబరు నుంచి పనులు ప్రారంభించి, ఆరు నెలల్లో పూర్తిచేసి వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## బీసీ హాస్టళ్లలో లోపాలు ఉంటే కఠిన చర్యలు

**రాయచోటి నవభూమి:**–బీసీ హాస్టళ్లలో లోపాలు ఉంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వెనుకబడిన సంక్షేమశాఖ అధికారి సురేశకుమార్ హెచ్చరించారు. శనివారం సాయం త్రం రాయచోటి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లాలోని వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టళ్ల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు ఎప్పటికప్పుడు మెడికల్ చెకప్‌లు చేయించాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. నిర్వహణలో లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు.

